
తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
21 - 07 - 2026




- అధ్వానంగా తయారైన మోత్కూరు-రాజన్నగూడెం రోడ్డు
- మూడేండ్లుగా రోడ్డు పనులు పడావు

# కుదుపులకు నడుములు పోతున్నయ్

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని భువనగిరి రోడ్డులో బీసీ బాలుర హాస్టల్ నుంచి రాజన్నగూడెం వరకు మెయిన్ రోడ్డు గుంతలతో అధ్వానంగా మారింది. మరీముఖ్యంగా హోండా షోరూం వరకు రెండు ఫీట్ల లోతుతో గుంతలు ఏర్పడి ప్రయాణం నరకప్రాయంగా మారింది. రాజన్నగూడెం వరకు త్రీలేన్ బీటీ రోడ్డు నిర్మాణం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2023లో రూ.5.80 కోట్ల నిధులు మంజూరయ్యాయి. సుమారు కిలోమీటర్



రోడ్డంతా గతుకులమయంగా మారింది. దీంతో కుదుపులకు నడుములు పోతున్నాయని వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన చిరు జల్లులకు హోండా షోరూం వరకు రోడ్డు తవ్వి మట్టి, కంకర పోసి వదిలేయడంతో అడుగడుగునా ఫీటు నుంచి వరకు బీటీ చేసి వదిలేయడంతో మిగతా రోడ్డంతా బొంతలమయంగా మారింది. మూడేండ్లుగా రోడ్డు పనులు ముందుకు సాగకపోవడంతో బొందల రోడ్డుపై ప్రయాణంతో కుదుపులకు నడుములు పోయి ఇటు ఆరోగ్యాలు దెబ్బతినడంతో పాటు అటు వాహనాలు కూడా పాడవుతున్నాయని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిరోజూ ఇదే రోడ్డుపై ప్రయాణిస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవడంతో ఈ రోడ్డుపై పలు ప్రమాదాలు జరిగి పలువురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఆందోళనలు చేసినా, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ రోడ్డు పనులు చేయకుంటే తాను నిరాహార దీక్ష చేస్తానని అధికారులను హెచ్చరించినప్పటికీ ఫలితం శూన్యం. మంగళవారం ఉదయం బొందల రోడ్డుపై ఉనక లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్ పల్టీ కొట్టడం ఈ రోడ్డు దుస్థితికి నిదర్శనం.

## రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

**బందెల శ్రీను, బీఆర్ఎస్ నాయకుడు**



మోత్కూరు నుంచి రాజన్నగూడెం వరకు డబుల్ రోడ్డంతా బొందలమయంగా మారి ప్రయాణం నరకప్రాయంగా మారింది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంలో రాజన్నగూడెం వరకు త్రీలేన్ బీటీ రోడ్డు విస్తరణ పనుల కోసం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రూ.5.80 కోట్లు మంజూరు చేయించారు. మూడేళ్లవుతున్నా రోడ్డు మాత్రం పూర్తికావడం లేదు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేసి వాహనదారుల బాధలు తొలగించాలి.